వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 06 డిసెంబర్ 2024

వర్షాలతో రైతులకు అపార నష్టం

దెబ్బతిన్న వరి, మినుము, ఉల్లి పంటలు

దువ్వూరు, డిసెంబర్ 05, ప్రభాతవార్త:

బుధవారం రాత్రి మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో మండలంలో రైతులకు అపార నష్టం వాటిల్లింది. ఎక్కువగా వరి, మినుము, కేపీ ఉల్లి పంటలు దెబ్బతిన్నాయి. ఫెంగల్ తుఫాన్ కారణంగా మొదటి నాలుగు రోజులు వర్షాలు రాకపోయిన బుధవారం రాత్రి ఏకధాటిగా 58.2మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. దీంతో ఎక్కడ చూసిన పొలాల్లో నీరు ప్రవహించింది. వర్షపు నీరు ఎక్కువగా కావడంతో వరి పంట పూర్తిగా నేలవాలి పోయింది. మినుముకు వర్షం రావడంతో ఆకులు నల్లగా మారి దెబ్బతింటున్నట్లు రైతులు వాపోయారు. ముందుగానే కేపీ ఉల్లి అంతత మాత్రమే ఉండగా ఈ వర్షాలతో పూర్తిగా తుడుచుకొని పోయిందని రైతులు వాపోయారు. తిరిగి గురువారం ఉదయం నుండి రాత్రి వరకు వర్షం పడుతూనే ఉండటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. చేతికి వచ్చే సమయంలో వర్షాలు రావడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. ప్రస్తుతం కురిసిన వర్షాల వల్ల పసుపు పంటకు కొద్దిగా ఇబ్బంద ఇలేకపోయిన మిగతా అన్ని పంటలపై వర్షాల ప్రభావం పూర్తిగా కనబడుతోంది. కొన్ని చోట్ల జొన్న, మొక్కజొన్న పంటలు కూడ నేలవాలి పోయాయి. మండలంలో సుమారు 10వేల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. 15రోజుల్లో వరి కోతలు మొదలయ్యే అవకాశం ఉంది. ఇటువంటి సమయంలో భారీ వర్షాలు రావడంతో పూర్తిగా నేలమీద పడిపోవడంతో వరి పంట దెబ్బదింతి. ఈ విశయంపై మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు తగ్గిన తర్వాత రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రస్తుతానికి పంట నష్టంపై ప్రాథమిక అంచనాలు తయారు చేస్తున్నామని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జాబితాను రూపొందిస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధినుండి

రూ.3,38,757 పంపిణి

నుండుపల్లి, నవంబర్ 5,ప్రభాతవార్త:

మండలంలోని రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన కంచం వెంకటరమణ కు ముఖ్యమంత్రి సహాయ నిధినుండి రూ.338757/ ల చెక్కు ను తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి సుబ్రహ్మణ్యం బుధవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనమందరం చూసాం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు,నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారు. అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు ముఖ్యమంత్రి సహాయ నిధి వక వరం అని ఆయన కొనియాడారు.

బతుకు బండి సాగెదెలా...

- ఏం కొనేట్లు లేదు..ఏం తినేటట్లు లేదు..
- మండిపోతున్న నిత్యవసర సరుకుల ధరలు
- కోయకుండానే కన్నీళ్లు పెట్టిస్తున్న ఉల్లి
- అందనంటున్న పప్పు ధరలు
- సగటు జీవి బతుకుబండి నడిచేదెలా

మదనపల్లె, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

ఏం కొనటట్లు లేదు..ఏం తినేటట్లు లేదు...కోయకుండానే కన్నీళ్ళు తెప్పిస్తున్న ఉల్లి...కొనకుండానే అబ్బురపరుస్తున్న టమోటా...అంద నంటున్న పప్పు దినెసలు...రెక్కలు వచ్చిన కూరగాయల ధరలు... వెరిసి సగటు జీవి బతుకుబండి నడిచేదెలా నంటూ తలపట్టుకొం టున్నాడు. గత కొన్ని రోజులుగా నిత్యవసర సరుకుల ధరలు సామా న్యునికి అందనంత ఎత్తుకు వెళ్లడంతో పట్టణంలో బతుకీడ్చడం ఇ బ్బందిగా మారుతోంది. దీంతో సగలు పట్టణ జీవి బతుకు బండిని నడపడం కష్టతరమవుతోందంటున్నారు. గత కొన్ని రోజులు ధరలు పెరుగుడే తప్ప తగ్గడం లేదు. ముఖ్యంగా గమనిస్తే మన ఇంటిలో నిత్యం వినియోగించే ఉల్లి ధరలు ప్రస్తుతం కిలో రూ.60లు పలుకు తున్నాయి. బహిరంగ మార్కెట్‌లో ఉల్లి కొందామంటే కన్నీళ్ళు పెట్టి స్తోంది. ధరలు కొండెక్కి కూర్చున్నాయి. పసిడి తరహాలో ఉల్లి ధరలు పరుగులు తీస్తోంది. కూరల్లో ఉల్లిగడ్డ లేకుండానే కర్రీ వండుతున్నా రంటే అర్థం అవుతోంది. అయితే ఇప్పట్లో ఉల్తి ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం లేనట్లు కనపడుతోంది.

పప్పు భోజనం కష్టతరమే : -

అన్ని నిత్యవసర సరుకులు ధరల కంటే పుప్పు ధరలు తక్కువేం కాదన్నట్లు వాటి ధరలు కూడా ఆగకుండా ముందుకు పరుగెడుతున్నా యి. గత ఒకన్ని నెలల క్రితం పోల్చి చూస్తే అపుడున్న పప్పు ధరలకు నేడు ఉన్న పప్పు ధరలకు ఏ మాత్రం పొంతన లేదని చెప్పవచ్చు. గతంలో ఉన్న ధరలు కంటే ప్రస్తుతం ఉన్న ధరలు 25నుండి 40 శాతం వరకు పెరిగాయి. కందిపప్పు కిలో రూ.150 నుండి 200



వరకు క్వాలిటీని బట్టి అమ్ముతున్నారు. పెసరుపప్పు కూడా ప్రస్తుతం కిలో రూ.120నుంచి 180 వరకు పలుకుతోంది. ఉద్దులు కిలో రూ. 350, శెనగలు రూ.120, అనపగింజలు రూ.160 ఇలా పెరగడంతో సామాన్యుని గుండెల్లో రైలు పరుగెడుతున్నాయి.

సన్న బియ్యం ధరలు అధికం : -

మన నిత్యవసరంలో అత్యంత ముఖ్యమైన బియ్యం ధరలకు ఇప్ప ట్లో కళ్కెం పడేలా లేదు. బహిరంగ మార్కెట్‌లో కేజి బియ్యం రూ.60నుంచి 80లు పలుకుతోంది. ఇంకాస్త మంచి నాణ్యాత కలిగిన బియ్యం కావాలంటే ఇంకో ఐదో, పదో పెట్టాల్సిందే. ఇక బియ్యంలో వివిధ రకాలైన బ్రాండ్ వస్తున్నాయి. నెల్లూరు రైస్, వరంగల్ రైస్, సోనామసూరి, కర్నూల్ రైస్, సూపర్‌ఫైన్, ఫైన్‌రైస్, రా రైస్, హెచ్ ఎంటిలు వంటి రకరకాల బియ్యం వస్తున్నాయి. ధరలు అదే విధంగా ఒకొక్క బ్రాండ్ ఒకొక్క రకంగా పెంచుకొంటుపోతున్నారు. దీంతో పట్ట ణంలో పేద, నిరుపేద కుటుంబాలకు మూడు పూటల తిండి తినా లంటే నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఏ కూరగాయలు కొందామన్న కిలో రూ.100పైనే :

ప్రస్తుతం పట్టణంలోని కూరగాయాల మార్కెట్‌లో ధరలు బాగా పెరిగాయి. ఏ రకం కూరగాయాలు కొందామన్న కిలోకు రూ.70నుంచి 100ల మధ్య వెచ్చించాల్సి వస్తోంది. జోబులో రూ. 1000 నోటు పెట్టుకొని రోడ్డుపైకి పోతే కొనిన సరుకులే వస్తు న్నాయని, అవి ఒక్క రోజుకు కూడా సరిపోవడం లేదని ఆదేన వ్యక్తం చేస్తున్నారు. వంకాయలు కిలో రూ.80, కాకర రూ.90, అల్లం రూ.100, తెల్లగడ్డలు రూ.500, బెండకాయలు రూ.70, బీరకాయ లు రూ.60, ముల్లంగి రూ.80, ఆకుకూరలు కొత్తిమీర కట్ట రూ. 60, గొంగూర కట్ట రూ.30, పొదినా కట్ట రూ.40, కరివేపాకు రూ.40, మునగకాయలు రూ.400 ఇలా కిలోలనుచూసినా రేట్లుపెరి గాయి. మాసంపు రూపంలో చూసినా రేట్లు పెరిగాయి. ఎక్కడ చూ సినా ధరలు పెరిగాయి అంటూ ఆవేదన చెందడం తప్పా చేసేది లేక సర్దుకు పోతున్నాడు సామాన్యుని జీవితం...

కలెక్టర్ ఆదేశాలు కూడా పట్టించుకోని అధికారులు

- 476 సర్వే నెంబరు భూమిలో మళ్లీ పనులు ప్రారంభించిన కబ్జాదారులు

సంబేపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త:

సంబేపల్లె మండలంలోని రెవెన్యూ అధికారులకు సాక్షాత్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారు. అత్యున్నత స్థాయి జిల్లా కలెక్టర్ చెప్పినప్పటికీ ఈ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి. నవంబరు 8న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబేపల్లె మండలంలో పర్యటించారు. ఈ క్రమంలో మండల పరిధిలో మోటకట్ల సమీపంలో కడప చిత్తూరు రహదారి పక్కన 476 సర్వే నెంబరులో గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు తెలు సుకొని ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులకు ఆయన సంస్థ వివరా లను తెలుసుకొని చర్చించారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని రెవెన్యూ అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికా రులకు కలెక్టర్ ఆదేశించారు. జారీ చేసి దాదాపు నెల రోజులు కావస్తున్నా ఇక్కడ రెవెన్యూ అధికారుల్లో చలనం కనిపించడం లేదు. కబ్జాదారులైతే యథేచ్ఛగా ఆ సర్వే నెంబరులో గల భూమిలో తిరిగి పనులు ప్రారంభించారు. కలెక్టరు ఆదేశించినా పట్టించుకోని అధికారులకు ఇంక ఎవరు చెబితే వింటారో అని పలు వురు చర్చించుకుంటున్నారు. ఇలాంటి నిర్లక్ష్యవైఖరిగా వ్యవహరిస్తే ప్రభుత్వ భూములకు రక్షణ ఎవరని, రక్షించాల్సిన అధికారుల కనుసన్నల్లోనే భఉఖా ఆక్రమణదారులు రోజు రోజుకు చెలరేగిపోతున్నారని విమర్శలున్నాయి. ఇలాంటి విమర్శలు సమాప్తం పలకాలంటే రెవెన్యూ అధికారులు వెంటనే స్పం దించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రతి ఒక్కరూ విరివిగా చెట్లు నాటండి

బద్వేల్ అర్బన్ ,డిసెంబర్ 5 (ప్రభాతవార్త) :

పర్యావరణం, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్క లు నాటాలని బద్వేల్ మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి అన్నారు. గురువారం పురపాలక కా ర్యాలయం ఆవరణం నందు సిబ్బందితో కలిసి మునిసిపల్ కమీషనర్ మొక్కలు నాటారు.నాటడమే గా కుండా పెంచి పోషించే బాధ్యత కూడా ఆ అధికారి తీసుకోవాలన్నారు. పర్యావరణ సమతుల్యత, జీవ రాశుల ఉనికిని కాపాడడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.రాబోయే తరాలకు కలుషితం లేని గాలిని అందించేలా మొక్కలు నాటడాన్ని ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. అలాగేఎవరికైనా మొక్కలు అవసరం ఐతే సచివాలయం లో తెలియజేసినట్లయితే ఫారెస్ట్ వారి సహకారం తో వారంలోపు అందజేస్తామన్నారు.

వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలతో, లైసెన్సెడ్ బిల్డింగ్ సర్వేయర్‌లతో సమీక్ష

వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలతో మరియు లైసెన్సెడ్ బిల్డింగ్ సర్వేయర్ లతో సమీక్ష సమావేశం నిర్వహిం చిన మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ భవనాలు నిర్మించేటప్పుడు 30 అడుగుల రోడ్డు ఉండునట్లు ఇంటి ముందు ఫ్రంట్ సెట్ బ్యాక్ వదలవలసింది గా తెలుపుతూ సదరు సెట్ బ్యాక్ నందు మెట్లు గానీ ర్యాంప్ లు నిర్మించరాదని తెలిపారు.ప్రభుత్వ స్థలాల ఆక్రమణకు పాల్పడి భవన నిర్మాణాలు చేపడుతున్న వారిపై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొనబడునని సూచించారు.భవన నిర్మాణ అనుమతుల కొరకు దరఖాస్తు చేయి సమయంలో సం బంధిత పత్రాలు సమర్పించి పొందిన ప్లాన్ ప్రకారం భవన నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. బద్వేల్ పుర పాలక సంఘము లో అనుమతులు లేకుండా ఎలాంటి కట్టడాలు కట్టరాదన్నారు,ప్రభుత్వ స్థలాలలో కట్టడాలు గానీ సందు రస్తాలు గానీ ఆక్రమించి కడితే ఎలాంటి నోటీసులు లేకుండా తక్షణమే తొలగించబడుతుందన్నారు,ఈ సమావేశంలో కమీషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ , టిపిబిఓలు మరియు పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు

కూలెందుకు సిద్ధంగా ఉన్న చెట్లు తొలగింపు :

గుప్తా నగర్ లో ఫీల్డ్ విసిట్ లో భాగంగా వారం కిందట పడిపోవడానికి సిద్ధంగా వున్నచెట్టు వుందని

గుర్తించి తొలగించాలని ఇంటి యజమానికి తెలియజేయడంతోవారు గురువారం స్వచ్ఛందంగా తొల గించారు, పురపాలక పరిధిలో ఎండిపోయి పడిపోవడానికి సిద్ధంగా వున్న చెట్లు ఉన్నట్లయితే పురపాలక కార్యాలయానికి తెలియజేసి అధికారుల అనుమతితో తొలగించుకోవాలన్నారు.లేదా మీ దగ్గరలో గల సచి వాలయంలో కూడా తెలియజేయవలెను పట్టణ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ తోడ్పడవలసినది గా విజ్ఞప్తి చేయడమైనదని కోరారు

సమస్యల నుంచి పారిపోం

- వైకాపా ప్రభుత్వంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంపు
- రైతు బాంధవుడు కాదు.. రైతు ద్రోహి జగన్
- సొంత ఊరిలో అసమర్థ పాలనతో కోట్లరూపాయల విద్యుత్ బకాయిలు
- పులివెందుల ప్రజలకు శాపంగా మారిన జగన్ పాలన
- అసెంబ్లీకి వెళ్లని జగన్ రాజీనామా చేయాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

పులివెందుల, డిసెంబరు 5, ప్రభాతవార్త :

మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిలా స మస్యలనుంచి తాము పారిపోము అని, ప్రజ ల్ని గాలికి వదిలి వేయమని, రాజకీయ లబ్ధి కోసం తన మనుగడ కోసం ధర్నా, డ్రామా ఆ డుతున్నారని, అధికారంలో ఉన్నప్పుడు ప్రజ లను దగ్గరకు కూడా రానివ్వని జగన్ మోహ న్ రెడ్డి నేడు ప్రజల మీద ప్రేమ ఉన్నట్లు కప ట ప్రేమ చూపిస్తున్నారు అని పట్టభద్రుల ఎ మ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నా రు. పట్టణంలోని తన నివాసం నందు ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో ఇంకా నేను ఉన్నాను అనే మనగడకోసం ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారు.. వారి కోసం వైకాపా తరపున నేను పోరాడుతున్న ట్లు ఆందోళన చేయాలని పిలుపునిచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి గత పాలనలో చెల్లించాల్సిన రూ.3500 కోట్లు ఫీజు రియంబర్స్ మెంట్ , వసతి దీవెన కింద రూ.1400 కోట్లు బకాయిలు ఎందుకు చెల్లించలేదో చెప్పాలన్నారు. గత పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను ఆర్థికంగా అదఃపా తాలానికి నెట్టింది నీవు కాదా అని ఇప్పుడు కూడా గత ప్రభుత్వంలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ పబ్లిక్ హియరింగ్ పెట్టి రూ.11626 కోట్లు లోటుగా తేల్చి వాటిని రాబట్టడానికి జగన్ ప్రభుత్వమే ఆమోదం తెలిపిందని వారు తెలిపిన ఆమోదం ప్రకారమే నేడు విద్యుత్ చార్జీలు పెరిగాయని ప్రస్తుత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. శాసనమండలిలో విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పష్టంగా ఎన్ని కలలో ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి రూ.15000 ఇవ్వడం జరుగుతుందన్నా రు. పులివెందుల విషయానికొస్తే సుందరీకరణ పనులతోనే కోట్ల రూపాయలు ఖర్చు చేశారు తప్ప పులివెందుల అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదన్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవమని పెద్దలు చెప్పారని కానీ జగన్ మోహన్ రెడ్డి తన సొంత ఊరిలో ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ప్రజల సమస్యలను పట్టిం చుకోకుండా రాష్ట్ర ప్రజల సమస్యలు తీరుస్తానంటూ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వచ్చే ఏడాది తల్లికి వందనం ద్వారా అర్హులకు అమ్మ బడి,ఉచిత బస్సు ప్రయాణం ఇలా ఒక దాని తరువాత ఒకటి అమలు చేస్తామని అన్నారు. జగన్ అసమర్థ పాలన వలనే పులివెందుల పట్టణంలో తీవ్ర త్రాగు నీటి సమస్య వుందన్నారు. చక్రాయ పేట మండలం లో సగం గ్రామాల్లో నీటి సమస్య ఉందని వీటిని అన్నింటినీ గత ఐదు సంవత్సరాల పాలనలో పూర్తి చేయకుండా కేవలం సుందరీకరణ పనులు చేస్తూ కో ట్ల రూపాయల నిధులు వ్యర్థం చేశారు అని అన్నారు.సొంత ఊరిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం పోరాడి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమస్యల గురించి ఆలోచించడం చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైసూరా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రమణా రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

అన్నమయ్య ప్రాజెక్టుకు వచ్చే వరద నీటిని చెరువులకు నింపాలి

ఇరిగేషన్ మంత్రిని కలిసిన రమేష్

రాజంపేట అర్బన్, డిసెంబర్ 5ప్రభాతవార్త

అన్నమయ్య ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటిని చెరువులకు నింపి కరువు నుంచి రైతులు కాపాడాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును గురువారం రాజధానిలో కలిసి వినతిపత్రం అందజేశారు. అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు జరుగుతుందో తెలియదని, అం తవరకు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు .ప్రధానంగా ప్రస్తుత వర్షా కాలంలో అన్నమయ్య ప్రాజెక్టుకు వరదనీరు వస్తుందని, ఈ పరిస్థితుల్లో హెడ్ రెగ్యులేటర్ వద్దకు వరద నీరు వచ్చేలా చేస్తే చెరువులకు నింపవచ్చని సూచించారు. ప్రాజెక్టు అధికారుల నుంచి సమాచారం తెప్పిం చుకొని సాధ్య సాధ్యాలను పరిశీలిస్తామని మంత్రి ,రమేష్ నాయుడుకు హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో జగన్ ఐదు సంవత్సరాల పాలనలో పాలన అంటే పాలెగాళ్ల రాజ్యం అనుకున్నార ని,జగన్ అండ్ కో బీహార్ గ్యాంగ్ తరహాలో దౌర్జన్యాలకి పాల్పడ్డారనీ విమర్శించారు. జగన్ 6నెలల వ్యవధిలో దిగిపోతున్న సమయంలో దేవలోక ప్రాజెక్ట్ కి సం బందించిన భూమిని బెదిరించి లాక్కొనే ప్రయత్నం చేసాడనీ ఆరోపించారు. బ్యూరో క్రాట్స్ ద్వారా జగన్ చేసిన అరాచకాలు దందాలకి వ్యాపారవేత్తలు భయభ్రాంతులకి గురయ్యారన్నారు. జగన్ హిందూ వ్యతిరేక వ్యక్తి కాబట్టి దేవలోక్ ప్రాజెక్ట్ రాకుండా అనేక విధాలుగా ఇబ్బందులకి గురిచేసాడని ధ్వజ.

పెట్టుబడులు పెట్టడానికి వ్యాపారావేత్తలు రావటానికి బయపడేలా వ్యవహరించారని విరుచుకుపడ్డారు. కేవీరావు లాంటి వ్యాపారస్థులని జగన్ ఏవిధంగా బ్లాక్మెయిమ్ చేసాడో ఇప్పుడు అన్ని బయటకి వస్తు న్నాయని పేర్కొన్నారు. పేదలకి చేసే వైద్య సేవల్లో సైతం ఏవిధంగా దోచుకుని దాచుకున్నారో ఒక్కొక్కటిగా బయటకి వస్తున్నాయని చెప్పారు. అలాంటివారికి లూకౌట్ నోటీసు లు ఇవ్వటం కాదని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోర్ట్ కి వెళ్లి అక్రమ బియ్యం రవాణా విదేశాలకి ఏవిదముగా వెళ్తుందో అందరికి అర్థమయ్యేలా తెలియచేసారని గుర్తు చేశారు. ఇలాంటి పాలన చేసి మరల ఇప్పుడు రోడ్ల పైకి వస్తా అంటే ప్రజలు ఎలా ఆదరిస్తారని,జగన్ ప్రజలందరికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

సిద్ధవటం, డిసెంబర్, 5 ప్రభాతవార్త:

మండలంలోని, మాచుపల్లి, దేగనివారిపల్లి, పెన్నా పరివాహ ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక కడపకు రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశారు ఈ సందర్భంగా మండల ఎస్సై చిరంజీవి గురువారం మాట్లా డుతూ రాబడిన సమాచారం మేరకు మాచుపల్లి కడప రహదారి వద్ద అక్రమంగా కడపకు రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని స్థానిక మండల తాసిల్దార్ కు అప్పజెప్తున్నామని ఆయన అన్నారు ఇసుక గృహ నిర్మాణాలకు మాత్రమే ఉచితంగా తీసుకెళ్లాలని కడపకు రవాణా చేస్తే చర్యలు తప్పవని అన్నారు

కెనరా బ్యాంక్‌లోని పథకాలను, ఋణాలను సద్వినియోగం చేసుకోండి

ఖాజీపేట, డిసెంబర్ 05, ప్రభాతవార్త:

ఖాజీపేట కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో త్రిపురవరం గ్రామం నందు గురువారం నాడు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా బ్యాంకు మేనేజర్ సందీప్ మాట్లాడుతూ బ్యాంకులో ఉన్నటువంటి స్కీమ్స్ గురించి పథకాల గురించి, ఋణాల గురించి ప్రధానమంత్రి పెట్టినటు వంటి ఇన్సూరెన్స్ పథకాల గురించి, లోన్స్ గురించి డిజిటల్ లావాదేవీల గురించి సైబర్ నేరాల గురిం ది అందరూ అవగామణ ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో వీటిన్నిపైన అవగాహణ కోసం ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం వారు మాటల ద్వారా, పాటల ద్వారా, మ్యూజిక్ షో ద్వారా గ్రామ ప్రజలకు చాలా చక్కగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సందీప్, యానిమేటర్ కుళ్ళాయమ్మ, బ్యాంక్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

21, 22న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రథమ మహాసభలు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మదనపల్లె, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

పట్టణంలోని జడ్పిహైస్కూల్ ఆవరణంఓ యూటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకుతో కలసి ఈనెల 21, 22న జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహించనన్నట్లు యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్‌నాయుడు తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా సర్వేపల్లి మాట్లాడుతూ జిల్లాలో మొదటి మహా సభ 55ఏళ్ళ తరువాత నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకోసం, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు కోసం అధ్యయన పోరాటం చేస్తన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయిచరణ్, యుటిఎఫ్ నాయకుఉ గాలి రవీంద్ర, సురేంద్ర, చపతి, నాగరాజు, వరప్రసాద్, రామచంద్ర, ముబారక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు మృతిపై సమగ్ర విచారణ చేపట్టండి

సిపిఐ జిల్లా నాయకులు డిమాండ్

మదనపల్లె, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

మాట్లాడుతున్న నాయకులు

అన్నమయ్యజిల్లా రాయచోటి పట్టణం కొత్తపల్లి జిల్లా ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన తెలిసిందే. పోలీసులు దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, చనిపోయిన ఉపాధ్యాయుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఏపి గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, దళిత హక్కు పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుదీర్‌కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయచోటిలో ఆకతాయిలు ర్యాగింగ్, గంజాయి వాడకం అసాంఘీక కార్యకలాపాకు రాయచోటి కేంద్రం అవుతుందని తెలిపారు. ఇలాంటి వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. తరచూ రాష్ట్రంలో ఏదొ ఒకచోట ఉపాధ్యాయులపై దాడులు జరుగుతున్నాయని వీటిని అదుపుచేయడానికి డాక్టర్‌కు రక్షణగా ఉన్న చట్టాలు ఉపాధ్యాయులకు ప్రత్యేక చట్టాలు రాష్ట్రంలో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

భూసారాన్ని పెంచినప్పుడే అధిక దిగుబడులు

ఏఓ మోహన్‌కుమార్

రామసముద్రం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ

రామసముద్రం మండలం చొక్కాండ్లపల్లె గ్రామ పంచాయితీ నందు ప్రపంచ నేల దినోత్సవం ఏఓ మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతులు భూసారాన్ని పెంచుకొన్నట్లయితే మంచి దిగుబడులను సాధించుకోవచ్చునని అన్నారు. గురువారం మండలంలోని రైతు వేధికలో నిర్వహించిన నేల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి కేవలం సేంద్రీయ ఎరువులు వాడి నేలను కాపాడుకోవాలన్నారు. మట్టిని సమర్థవంతంగా ఉపయోగించుకుంటేనే దానిని జాగ్రత్తగా సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సుస్థిర వ్యవసాయంతో పాటు పశుసంపదను వాటి ఫలితాల ప్రకారం ఎరువులు వాడకం వల్ల నేలను రక్షించడమే కాకుండా సాగు ఖర్చు కూడా తగ్గించుకోవచ్చున్నారు. కార్యక్రమంలో మోహన్‌కుమార్, వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ దివ్యాంగు దినోత్సవం

రామసముద్రం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రంలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మండల విద్యాశాఖ అధికారి హేమలత, అంజినేయులు అధ్యక్షతన జరిగింది. ఎంఈఓ హేమలత మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సోదరభావంతో మెలగాలని వారు దైవంతో సమానులని కొనియాడారు. రామసముద్రం తూర్పు పాఠశాల హెచ్ఎం హేమలత మాట్లాడతూ కల్పిస్తున్న సౌకర్యాలు అన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి దివ్యాంగుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లయితే వారికి కావాలిన సౌకర్యాలు అన్నింటిని అందిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు నారాయణస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లకు ఆటపోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవిత సిబ్బంది జాన్‌బాబు, ఎంఈఓ హేమలత, ఎంఈఓ-2 ఆంజినేయులు, తూర్పు పాఠశాల హెచ్ఎం హేమలత, పుష్పరాజ్, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

రామసముద్రం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

ఉపాధ్యాయునిపై దాడికేసో దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంఓ ఉపాధ్యాయుఉ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీ, అయూబ్‌ఖాన్‌లు మాట్లాడుతూ గత రెండు రోజు క్రితం రాయచోటిలో జరిగిన ఉపాధ్యాయ మృతి సంగటన చాలా బాదాకరమన్నారు. సభ్యసమాజం తలదించుకునేలా జరిగిన ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపి నిందితును కఠినంగా శిక్షించాలని కోరారు. ఇప్పటికైనా విద్యావ్యవస్థ పరిపుష్టికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి రమాదేవి, సురేష్, నాయకులు గాయత్రి, నరేంద్ర, షాహీర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

రామాపురం : డిసెంబర్ 05 , ప్రభాతవార్త

మండలంలోని కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ కొత్తపల్లికి చెందిన బినాతి మోహన్ (48) గురువారం తెల్లవారుజామున. విద్యుత్ వైర్ తగిలి షాక్‌తో మృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి కొత్తపల్లి గ్రామానికి చెందిన బినాతి మోహన్ తను గ్రామ శివారులోని తన వరి పంట పొలాలకు మోటర్ వేయడానికి వెళ్లి అక్కడ కిందపడి ఉన్న విద్యుత్ వైర్‌ను తొక్కడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ సిబ్బంది వెళ్లి మృతిని శవ పరీక్షకై రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవ పరీక్ష నిమిత్తం బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించుకోవాలి

నిమ్మనపల్లె, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల్లో భాగంగా నేటినుంచి జనవరి 3వరకు మండల స్థాయి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుల్లో ప్రజాసమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ దనంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంటు రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఆర్ఐ అనంతలక్ష్మి, సర్వేయర్లు గోఫి, ఇంతియాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి రెవెన్యూ సదస్సులు :-

6న వెంగంవారిపల్లె, 10న బండ్లపై, 12న ముష్టురు, 13న కొండయ్యగారిపల్లె, 18న రెడ్డివారిపల్లె, 19న మాచిరెడ్డిగారిపల్లె,, 20న రావేటివారిపల్లె, 24న తవళం, 26న చౌకిళ్ళవారిపల్లె, 27న నిమ్మనపల్లె, జనవరి 2న అగ్రహారం, జనవరి 3న సామకోటివారిపల్లెల్లో ఉదయం 10గంటల నుంచి సదస్సులు జరగనుండగా అన్ని గ్రామ పంచాయితీ, సచివాలయాల్లో, చౌకిళ్ళవారిపల్లెలో రచ్చబండవద్ద, నిమ్మనపల్లెలో సంతలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

నేటి నుండి రెవిన్యూ సదస్సులు

రామాపురం : డిసెంబర్ 05, ప్రభాత వార్త

మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో శుక్రవారం నుండి2025 జనవరి 8 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ రామాంజనేయులు తెలిపారు శుక్రవారం6 వ తేదీ గోపగుడిపల్లి 7తేదీ కసి రెడ్డి గారి పల్లి సూర్యనారాయణపురం.10 న రాచపల్లి 13 నల్లగుట్టపల్లి 17 సరస్వతి పల్లి. గువ్వల చెరువు. 21 పొత్తకూరు పల్లె 24 కల్పనాల చెరువు 27 నీలకంఠరావుపేట. 2025 జనవరి 2 వ తేదీ బండపల్లి. కుమ్మరపల్లి. 4 తేదీ హసనాపురం 7తేదీ సుద్దమల్ల 8వ తేదీ చిట్టూరు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

పిల్లల ఆరోగ్యం దేహానికి సౌభాగ్యం

పీలేరు డిసెంబర్ 05 ప్రభాతవార్త ఃం

ఆరోగ్యమే మహా సౌభాగ్యమని అవి విద్యార్థులకు మంచి అలవాటులతోనే సిద్ధిస్తాయని, డాక్టర్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం పాఠశాల ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా రమేష్ రెడ్డి తలుపుల ప్రాథమిక పాఠశాల పిల్లలకి రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య ప్రగతి రికార్డులు పరిశీలించి, దంత,చెవి, ముక్కు,గజ్జి, తామర, శ్వాసకోశ వ్యాధులు ఆరోగ్య సమస్యల్ని ప్రతి విద్యార్థికి పరీక్షించి, తర్వాత మంచి అలవాట్లు, రోజుకు రెండుసార్లు పళ్ళుబ్రత, గోళ్లు కత్తిరించడం, స్నానం, చేతులు శుభ్రత, ఆటలు ఆడడం,మొదలగు మంచి అలవాట్లు విద్యార్థికి ఎంతోమేలని, వివరించారు. కార్యక్రమంలో హెచ్.ఇ. కొండయ్య పర్యవేక్షకులు కృష్ణయ్య, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంరెడ్డి బి,ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ

రామాపురం డిసెంబర్ 05, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో రాయచోటి ఎన్జీవో కాలని వాస్తవ్యులు ఫాఖైర్ సాబ్ కుమారుడు షేక్.బాబాజీ (సాఫ్ట్ వేర్ ఇంజనీర్ హైదరాబాద్)గారి ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నదాత సుఖీభవ అంటూ అధ్యక్షులు లయన్ పి. శివారెడ్డికి తెలిపారు. గురువారం దాత బాబాజీ మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ షేక్. మహమ్మద్, ,ప్రతాప్ రెడ్డి, నందని ట్రావెల్స్ నాయక్ దాత కుటుంబ సభ్యులు ఫాఖైర్ సాబ్, వృద్ధాశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి దెబ్బతిన్న వరి పంటను పరిశీలన

రాజుపాళెం, డిశంబరు 05, ప్రభతవార్త.

మండల పరిధిలో చేతికొచ్చిన వరిపంటకు ఇటీవల కురిసిన వర్షం పంటకు నష్టంను, రైతుకు కష్టంను మిగిల్చినది, మంచిదిగుబడి వస్తుందని ఆశించిన రైతుకు కోతకు వచ్చినపంట చేతికి దక్కేసమయంలో వర్షంతో నేలకొరిగినది. ఈవిషయమై గురువారం వ్యవసాయశాఖ అధికారి శివరామక్రిష్ణారెడ్డి దెబ్బతిన్న వరిపంటను రైతులతో కలిసి పరిశీలించారు.ఈవిషయంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి రైతులకు కల్గిన నష్టంను వివరిస్తామన్నారు.వరిపంట కోతకు సమయంలో వర్షంతో నేలకొరిగనదని ధాన్యం దెబ్బతింటుందని,నాణ్యత తగ్గుతుందని, దిగుబడి ఆశించిన మేరకు వస్తుందోలేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈవిషయమై భారతీయకిసాన్ సంఘ్ అధ్యక్షులు సహదేవరెడ్డి వర్షంతో నష్టపోయిన వరిరైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వ్యసాయ శాఖ అధికారులు పంట నష్టం పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టాల జగన్‌మోహన్‌రెడ్డి, రైతులు,గ్రామవ్యసాయశాఖ అసిస్టంట్‌లు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రామాలలో రెవిన్యూ సదస్సులు

రాజుపాళెం,డిశంబరు05,ప్రభాతవార్త.

మండల పరిధిలోని గ్రామాలలో డిశంబరు6వతేది నుండి జనవరి 7 వరకు రెవిన్యూ సదస్సులు ప్రభుత్వ ఆదేశాలమేరకు నిర్వహించనున్నట్లు తాసిల్దార్ వెం కటేశ్వర్లు తెలిపారు. 6న గోపల్లె,9న వెల్లాల,కుమ్మరపల్లె,10న కూలూరు,11న ఉప్పలపాడు,12న దద్దనాల,13న రాజుపాళెం,16న టంగుటూరు,17న కొట్టాల, 18న వెంగళాయపల్లె,19న అయ్యవారిపల్లె,20న వెలవలి,21న వాసుదేవపురం, 23న అర్కటవేముల,24 సోమాపురం,26న చిన్నశెట్టిపల్లె27న ఎరోపాళెం,28న తొండలదిన్నె,30న చిన్నజొన్నారం,31న పైగిడేల,జనవరి 2న గాదేగూడూరు, 3న పర్లపాడు,4న రామచంద్రాపురం,6న కొర్రపాడు,7న పొట్టిపాడు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలు,రైతులసమస్యలు దరఖాస్తులు స్వీకరించి పరిష్కారంనకు చర్యలు

మెగా పిటిఎం విజయవంతం చేయాలి

కెవిపల్లి, డిసెంబర్ 05 ప్రభాతవార్త ఃం

డిసెంబరు 7 వ తేదీన శనివారం రోజున మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల లో జరిగే తల్లిదండ్రుల సమావేశాల్ని ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని కె.విపల్లి మండల విద్యా శాఖాధికారి శ్రీ పి.రెడ్డి భాషా అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులుతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు తెలియజేసారు. అందరూ ప్రధానోపాధ్యాయులు తప్పక అందరి తల్లి దండ్రులకు తెలియజేసి అందరూ హాజరయ్యేలా చూడాలని,షెడ్యూల్ ప్రకారం సమావేశం నిర్వహించి, చివరగా తల్లి దండ్రులు,విద్యార్థులు అందరూ కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని తెలిపారు. ఈ సమావేశపు ఫోటోలను కమిటీ చైర్మన్ లాగిన్ నందు తప్పక అప్లోడ్ చేయాలని తెలియజేసారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ డిసెంబరు 7 వ తేదీన శనివారం రోజున సమావేశానికి తప్పక హాజరయ్యి తమ పిల్లల యొక్క విద్యా విషయక అంశాలను పరిశీలించి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తగు సూచనలు, సలహాలను అందించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశంలో రెండవ మండల విద్యా శాఖాధికారి సుబ్రమణ్యం రెడ్డి, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వెంకటరమణ, అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.పిలు, మండల కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

సమావేశానికి తప్పక హజరుకావాలి

లక్కిరెడ్డిపల్లె,డిశంబరు 05 ప్రభాతవార్త

రేపు నిర్వహించే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి విద్యార్థులు తిదండ్రులు తప్పక హాజరుకావాలని ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పాఠశాల కమిటి చేర్మేనియనమల మణి, విద్యార్థుల తల్లిదండ్రుల ఆహ్వాన వా త్రికలను పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టామత్మకంగా నిర్వహించే తల్లిదండ్రుల సమావేశాన్ని అందరు కలసి జయప్రదం చేయాలన్నారు. పాఠశాలలోని వసతులు విద్యార్థుల పోగ్రేస్, గ్రేడింగ్ విదానముపై విద్యార్థి యొక్క ప్రవర్ధన తదిత అంశాలపై చర్చలు ఉంటాయని ప్రతి విద్యార్థి తల్లి లేక తండ్రి తప్పకుండా హజరుకావాలన్నారు.

మద్యంపై కమిషన్ పెంచాలి

కడప కార్పొరేషన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:

9 శాతం నుంచి గెజిట్లో పేర్కొన్న విధంగా 20 శాతానికి పెంచాలని కడపు వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, మద్యం వ్యాపారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం కడపలో ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఉమ్మడి కడప జిల్లాలోని మద్యం షాపులు, బార్ల యజమానులు కడపలో సమావేశమై కమిషన్ విషయంపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ మద్యం అమ్మకాలపై ఇస్తున్న కమిషన్ ఏమాత్రం చాలడం లేదని, నెలకు రూ.5 నుంచి రూ.7 లక్షల మేర నష్టపోవాల్సి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తెస్తుందని తెలిపారు అయితే కమిషన్ మాత్రం పెంచలేదన్నారు. కమిషన్ తగ్గడంతో నిర్వహణ వ్యయం పెరుగుతుందని చెప్పారు. పెంచనియడలా 14 నుంచి మద్యం కొనుగోలు చేయలేమన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు, కడప, రాయచోటి, రాజంపేట, కమలాపురం, బద్వేలు, పులివెందుల బార్ వైన్ షాపుల ఓనర్లు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను జయప్రదం చేయండి

బద్వేలు, డిసెంబర్ 5 (ప్రభాత వార్త);

బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని భూ సమస్యల పరిష్కారాని కై ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని ఆర్డివో చంద్రమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలు శుక్రవారం నుంచి జనవరి 8వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో జరగనున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో భూ సంబంధిత సమస్యలతో పాటు, సామాజిక సమస్యల పరిష్కారాలకై నిర్వహించే ఈ సదస్సును రైతులు, ప్రజలందరూ పాల్గొని వారి సమస్యలు తెలియజేయాలన్నారు.

పార్ట్‌టైం టీచర్లకు ఎమ్మెల్సీ భరోసా

పులివెందుల, డిసెంబరు 5, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ సొసైటీనందు రాష్ట్రవ్యాప్తంగా పార్ట్ టైం టీచర్స్ గా పని చేస్తున్న 1600 మందికి పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి భరోసా ఇచ్చారు. పలువురు గురువారం ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డిని కలిసారి. పార్ట్ టైం టీచర్లు అందరూ గతంలో యువగలం పాదయాత్రలో నారా లోకేష్ కలిసి వారి సమస్యలను వివరించారు. పార్ట్ టైం టీచర్లకు ఉద్యోగ భద్రత, జీతాల పెంపుదల పై యువగలం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీని త్వరగా నెరవేర్చమని వారు ఎమ్మెల్సీని కలిసి విన్నవించుకున్నారు, వీరందరికీ త్వరలోనే హామీని నెరవేరుస్తామని రాంగోపాల్ రెడ్డి వారికి భరోసా ఇచ్చారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ బడ్జెట్ కేటాయింపు పైహర్షం

వేంపల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త :

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోరాష్ట్ర ప్రభుత్వము బడ్జెట్లో బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ.270 కోట్లు కేటాయించడం పట్ల కడపజిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పీపీఎస్.వి.ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. వేంపల్లి లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడ్జెట్ లో వివిధ కార్పొరేషన్లకు కేటాయింపుల తోపాటు మంత్రి సవిత బ్రాహ్మణ కార్పొరేషన్ కేటాయింపు వివరాలను ప్రకటించడంతో బ్రాహ్మణ కార్పొరేషన్ కు బడ్జెట్ కేటాయింపుపై ఉన్న అనుమానాలు తొలగిపోయాయన్నారు. జిల్లాలో ఉన్న బ్రాహ్మణ సంఘాలకు ప్రాతినిథ్యం ఇవ్వాలని బ్రాహ్మణ సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపుతున్న ఆదరణ మరువలేనవని, ఆయనకు బ్రాహ్మణ సమాజం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని త్వరితగతిన బడ్జెట్ కేటాయింపు అమలయ్యే విధంగా మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ప్రసాద రావు కోరారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

వేంపల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త :

రాయచోటి పట్టణంలోని కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఇజాజ్ అహమ్మద్ మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కడప జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు బి.ఎస్. రమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇజాజ్ అహమ్మద్ గుండెపోటుతో మరణించాడని ప్రధానోపాధ్యాయుడు చెబుతుండగా మృతుని భార్య తన భర్తను విద్యార్థులు దాడి చేసి చంపేశారని ప్రకటించడం అనుమానాలకు తావిస్తోందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి సమగ్ర విచారణ జరిపి దోషులను చట్ట ప్రకారము కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. పిల్లల్లో పెరిగిపోతున్న క్రమశిక్షణ లోపాన్ని సరిదిద్దేందుకు, పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించడానికి పాఠశాలల్లో అమలయ్యే విధంగా ఒక ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జగనన్న కాలనీలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయండి

ఓబులవారిపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఓబులవారిపల్లెలో ఉన్న నల్లరాళ్లగుట్టలో నిర్మించిన జగనన్న కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీవాసులు అభ్యర్థిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కాలనీలో రోడ్లన్నీ బురదమయమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా కాలనీ అభివృద్ధి చేసే విధంగా మౌలిక వసతులు కల్పించి కాలనీవాసులకు సౌకర్యాలు కల్పించాలని సంబంధిత ఉన్నతాధికారులను పాలకులను కోరుతున్నారు.

గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

దువ్వూరు, నవంబర్ 05, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరు పోలీస్‌స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎన్.రామకృష్ణ (51) బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించినట్లు బంధువులు తెలిపారు. విధి నిర్వహణలో బుధవారం సాయంత్రం 7గంటల వరకు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించి ప్రొద్దుటూరులోని తన ఇంటికి వెళ్లాడు. గురువారం ఉదయానికి మరణించినట్లు బంధువులు తెలిపారు. బహుషా గుండెపోటుతో మరణించినట్లు పేర్కొన్నారు. రెండు నెలల క్రితమే దువ్వూరు పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా చేరారు. ప్రొద్దుటూరులో ఆయన మృతదేహాన్ని రూరల్ సీఐ శివశంకర్ యాదవ్, స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంది మృతదేహానికి నివాళులు అర్పించారు.

గిరిజనుల అభివృద్ధికి ఆనివిదాలా సహకరించాలి

వేంపల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త :

గిరిజనుల అభివృద్ధికి ఆనివిదాలా సహకరించాలి రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ కోరారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆయన కలిసారు. తనను గుర్తించి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన కలిసారు.

నేటి నుండి రెవెన్యూ సదస్సులు

తొండూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త :

తొండూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నుంచి జనవరి 3 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ బి రామచంద్రుడు గురువారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ఈ సదస్సులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. కొందరు భూ సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి న్యాయం చేసేందుకే మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.

రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయండి

కలికిరి, డిసెంబరు 5, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని 14 పంచాయతీల్లో ఈనెల 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సులను రైతులు, పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మహేశ్వరీభాయ్ పేర్కొన్నారు. గురువారం తహసీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ కలికిరి పంచాయతీ కె.రెడ్డివారిపల్లి గ్రామంలోని సచివాలయంలో రెవెన్యూ సదస్సు జరుగుతుందన్నారు. 10న మర్రికుంటపల్లె సచివాలయంలో, 12న మహల్ సచివాలయంలో, 13న గుండ్లూరు, 17న చీకటిపల్లి, 18న పారపట్ల, 20న మేడికుర్తి, 24న పల్లటి

క్యాన్సర్ వ్యాధికి ముందస్తు పరీక్షలు చేయిస్తే వ్యాధిని అరికట్టవచ్చు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:

తాళ్లమాపురం, బొల్లవరం, లింగారెడ్డి కొట్టాల, కొర్రపాడు, ఎస్ఎస్వి హై స్కూల్, అమృత గార్డెన్స్ ప్రొద్దుటూరు నందు యన్సిడిసిడి, కాన్సర్ మరియు చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ సర్వేలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఈ సర్వేలో భాగంగా 18 సంవత్సరాలు పైబడిన వారందరికి రక్త పోటు (బిపి), మధుమేహం (షుగర్),నోటి కాన్సర్, రొమ్ము కాన్సర్, గర్భాశయ ముఖ ద్వార కాన్సర్ వ్యాధులకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వచ్చి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని, పైన తెలిపిన వ్యాధులకు ముందస్తు పరీక్షలు చేయించుకోవడం వల న వ్యాధిని గుర్తించి తగిన చికిత్స తీసుకోవచ్చునని, ప్రస్తుతం ఎక్కువగా బిపి, షుగర్, కాన్సర్ వ్యాధులు వస్తున్నాయని కావున వాటి వలన ఎక్కువ అనారో గ్యంనకు గురివుతున్నారని, అందులో ముఖ్యంగా కాన్సర్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని, కాన్సర్ వ్యాధికి ముందస్తు పరీక్షలు చేయించుకొని గుర్తిస్తే వ్యా ధి నయము అవుతుంది కావున ప్రజలందరూ మా సిబ్బంది మీ ఇంటి దగ్గరికి వచ్చినపుడు సహకరించి ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా వుండాల న్నారు. అలాగే రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో ప్రతి శనివారం అంగ న్వాడీ కేంద్రంలో 6నెలలు మొదలుకొని 5సంవత్సరాల వరకు పుట్టుకతో వచ్చే లోపాలను మరియు ప్రతి గురువారం స్కూల్ ల నందు 1 వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల పిల్లలలో బాల్యంలో వచ్చే వ్యాధులను, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల పిల్లలలో కౌమార ఆరోగ్యం గురించి స్క్రీనింగ్

చేస్తారని, పుట్టుక లోపాలు అంటే పెదవి చీలిక, అంగిట్లో చీలిక, చిన్న తల, పెద్ద తల, సంక్రమిత కంటి పొర,సంక్రమిత గుండె జబ్బులు, నెలలు నిండ కుండా పుట్టిన పిల్లలు, అలాగే బాల్యం లో వచ్చే వ్యాధులు ఏవి అనగా చర్మ వ్యాధులు, చెవి సంభంధిత సమస్యలు, శ్వాస కోస వ్యాధులు, మూర్ఛ వ్యా ధి, దంత సంబంధిత సమస్యలు, గుండె జబ్బులు మొదలగునవి, పిల్లల ఆరో గ్యమే దేశ సౌభాగ్యం కావున మీ పిల్లలందరికి ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్బిఎస్కె ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ భరత్ నారాయణ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ నిఖిల, ఎపిడమాలజిస్ట్ ఖాజా మొహిద్దీన్, హెల్త్ ఎడ్యుకే టర్ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ కృష్ణమ్మ, కోఆర్డినేటర్ నవీన్, సూపర్ వైజర్ రాఘవ, సిఓ సుబ్బారెడ్డి, ఏయన్ఎం, ఆశ పాల్గొన్నారు.

పించా ఎడమ కాలువకు 20 క్యూసెక్కుల నీరు విడుదల

సుండుపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:

మండలంలోని ముడుంపాడు గ్రామంలోని పించ డ్యామ్ నుండి ఎడమ కా లువకు తాత్కాలిక మరమ్మతుల అనంతరం20 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్టు అసిస్టెంట్ ఇంజనీర్ నాగేంద్ర నాయక్ తెలియజేసారు.

రైతుల సమస్యలపై
రెవిన్యూ సిబ్బంది చొరవ చూపాలి

లక్కిరెడ్డిపల్లె : డిసెంబర్ 05, ప్రభాత వార్త

రైతుల రెవిన్యూ సమస్య లపై సిబ్బంది చొరవ చూపి పరిష్కారం దిశగా అడుగులు వేసేలా చూడాలని తాసిల్దార్ శ్రీనివాసులును లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మో హన్ రెడ్డి కోరారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రా మాల్లో రైతులకు సంబంధించిన భూ సమస్యలు, ఆన్లైన్ సమస్యలు అలాగే ఉ న్నాయని దీంతో రైతులు బ్యాంకుల్లో రుణాలు పొందడంతో పాటు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందజేస్తున్న బిందు సేద్యం, తుంపెర సేద్యం పరికరాలు పొం దడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చాలామంది రైతులు పం ట సాగు చేసుకుని కూడా ఆన్లైన్లో పంట నమోదు కాకపోవడంతో ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ పొందలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామ సభలు నిర్వహిస్తున్నమని తాహసిల్దార్ శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యే కి తెలి పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ హరి, ఆర్ఐ రాజేష్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమిర్, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, మల్ రెడ్డి, రాజ బాబూ, వీఆర్వోలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ నిర్మించాలని ఆందోళన

బద్వేల్ అర్బన్ డిసెంబర్ 05 ప్రభాత వార్త :

నాడు ఉక్కు సాధన ఐక్యవేదిక బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉక్కు సాధన ఐక్యవేదిక బద్వేలు పట్టణ కన్వీనర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి ప్రకటిం చడానికి ఉక్కు సాధన కమిటీ ఖండిస్తున్నదని, రాష్ట్ర విభజన చట్టంలో భాగం గా కడపలో నిర్మించాల్సిన ఉక్కు పరిశ్రమపై కేంద్రమంత్రి ప్రకటన రాయలసీ మ ప్రజలను మోసం చేయడమేనని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ప్రభుత్వ రంగంలోనే కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని ఉక్కు సాధన ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్ర మంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా అధ్య క్షులు ముడియం చిన్ని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, యస్.కె. ఆదిల్, నాయకులు నాగేంద్రబాబు, యువరాజు, రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు పట్టణ నాయకులు కె.శివకుమార్, బాబ య్య, బాలస్వామి.ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకులు అనంతమ్మ ,ఫా తిమా మస్తాన్ బీ,ఖైరున్ బీ,రామలక్షుమ్మ. కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు రాయ ప్ప నాయకులు ఓబయ్య, ఆవాజ్ పట్టణ కార్యదర్శి షేక్ అన్వర్ భాష, వికలాం గుల సంఘం నాయకులు వెంకటపతి, వెంకటేశ్వర్లు ,ప్రసాదు కళాకారుల సం ఘం పట్టణ నాయకులు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్రమశిక్షణ ఉపాధ్యాయుని పాత్ర కాదా!

మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త.

విద్యార్థులలో క్రమశిక్షణ రావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా విధా నాలపై సమీక్ష చేసి చట్టంలో మార్పు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉం దని ఫ్యాప్టో నాయకులు అన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటిలో విద్యార్థుల దాడి ఏజాష్ అహమ్మద్ అనే ఉపాధ్యాయుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యం లో నేడు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నా యకులు మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టవలసిన ఉపాధ్యాయు లకు వివిధ చట్టాల పేరుతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. జరిగిన హత్యపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి ప్రభుత్వ ము మరియు విద్యాశాఖ ఈ హత్యను ఖండించాలన్నారు. వార్త పత్రికలలో ఉపాధ్యాయులపై చిన్న వ్యతిరేక వార్త వస్తే నిజా నిజాలు తెలుసుకోకుండా చర్యలు తీసుకునే అధికారులు ఉపాధ్యాయులపై దాడి జరిగితే ఎందుకు స్పం దించలేదు అన్నారు. విద్యార్థుల తప్పులను వెనకేసుకొచ్చే తల్లిదండ్రులు ఉన్న పరిస్థితులలో, ఒకవైపు అధికారుల ఒత్తిళ్లు, మరోవైపు విద్యార్థులలో నైతిక వి లువలు లేక వారి ప్రవర్తనతో ఉపాధ్యాయుల పరిస్థితి దారుణమైందన్నారు. కనుక ప్రభుత్వము,అధికారులు, మీడియా ఉపాధ్యాయులకు నైతిక మద్దతు ఇ వ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పోకల మధుసూదన, సుధాకర్ నాయుడు, నరసింహులు, పురం వెంకటరమణ, మోహన్ రెడ్డి, సుధాకర్, అశోక్, మల్లీశ్వర్ బాబు, సుధాకర్ రెడ్డి, గోపాల్, భాజా, హరిబా బు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మదర్ తెరిస్సా సేవారత్న అవార్డు అందుకున్న బైసాని సత్యం

ప్రొద్దుటూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త

ప్రపంచ స్వచ్ఛంద సేవా సం స్థల సేవకుల దినోత్సవ సంద ర్భంగా పోరుమామిళ్లకు చెందిన మదర్ తెరిసా ఫౌండేషన్ నిర్వా హకుల ఆధ్వర్యంలో ప్రొద్దుటూ రు పట్టణానికి చెందిన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను గుర్తించి అధ్యక్షుడు బైసాని సత్య నారాయణకు మదర్ తెరిసా సేవా రత్న అవార్డును గురువారం ఏ.పి. ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ తమ సంస్థ సేవా మూ ర్తి మదర్ తెరిసా గారినీ ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమములు నిర్వహిస్తు న్నందని మా సేవలు గుర్తించి అవార్డు ప్రధానం చేసిన మదర్ ఫౌండేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ కు సహకరించిన ప్రతి ఒక్కరికి చెందుతుందని అన్నారు.

నేటి నుండి జనవరి 7 వరకు రెవెన్యూ గ్రామ సదస్సులు

ప్రొద్దుటూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండల వ్యాప్తంగా నేటి నుండి జనవరి 7 ఏది వరకు గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ గంగయ్య వెల్లడిం చారు ఈ సందర్భంగా గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు నవంబర్ 6 వ తేదీ శుక్రవారం కామనూరులో మొదలై జనవరి 7 న ప్రొద్దు టూరు అర్బన్ తో గ్రామ సదస్సులు ముగియ నున్నట్లు తెలిపారు. ఈ గ్రామ రెవెన్యూ సదస్సులలో గ్రామస్థాయిలో ఉన్న భూ తగాదాలు, రీసర్వే అవకత వకలకు పరిష్కారాలు, అంతేకాకుండా సామాజిక అంశాల పై ఉన్న సమస్యలు పరిష్కరించడమే ఈ రెవెన్యూ సంస్థల లక్ష్యమని తాసిల్దార్ అన్నారు ఈ కా ర్యక్రమాలకు ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణ అధికారిగా వ్యవ హరిస్తారన్నారు గ్రామసభల ద్వారా భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్ యంగా గ్రామ సదస్సులలో వచ్చిన సమస్యలను 45 రోజుల గడువులోగా భూ సమస్యలను పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ సదస్సులలో మండల తాసిల్దార్తో పాటు ఆర్ఐ వీఆర్వో మండల సర్వేయర్ల అధికారులు సర్పంచు లు సచివాలయం సిబ్బంది తదితరులు హాజరవుతారని తెలిపారు గ్రామ ప్రజ లు మరియు రైతులు ఈ సదస్సులలో పాల్గొని ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేసుకోవాలని సూచించారు.

6 వ తేదీ నుండి రెవిన్యూ సదస్సులు

చిన్నమండెం డిసెంబర్ 5 ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో ఈ నెల 6 వ తేదీ నుండి జనవరి 8 వ తేదీ వరకు గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు ప్రభుత్వ ఆదేశం మేరకు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు.కావున రెవెన్యూ పరం గా వున్న సమస్యలను ఈ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచిం చారు. సదస్సులు గ్రామాల వారీగా ఇలా జరగనున్నాయి.6 వతేది కలిబండ పంచాయతీ కార్యాలయంలో 10 న పడమటికొన గ్రామ సచివాలయంలో 13న సాకిబండ సచివాలయం,17 న దేవగుడిపల్లి సచివాలయం,19 న చిన్న మండెం సచివాలయం 2లో,24న కేశాపురం దేవలంపేట సచివాలయం లో 26న దిగువగొట్టి వీడు పంచాయతీ కార్యాలయం, 31న వండాడి గ్రామపంచా యతీ ఆఫీస్, జనవరి 3న మల్లూరు సచివాలయంలో, 4న కొత్తపల్లి సచివా లయం,8న బోనుమల సచివాలయంలో అయా గ్రామ రెవెన్యూ ఆఫీసర్ల అధ్వర్యంలో సదస్సులు జరగనున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

లాటరీ విక్రయదారుల బైండ్ ఓవర్

**పీలేరు డిసెంబర్ 05 ప్రభాతవార్త ఃఃః

రాష్ట్రంలో విద్యావ్యవస్థ గంజాయి, డ్రగ్స్, అసాంఘిక శక్తులకు అడ్డగా మారాయి

కడప కలెక్టరేట్ డిసెంబర్ 05 ప్రభాతవార్త

రాయచోటి కొత్తపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల దాడిలో ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటనపై కడ ప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సమా వేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి మాట్లాడుతూ రా ష్ట్రంలో పాఠశాలలు, కాలేజీలు గత వైకాపా పాలనలో మద్యం షాపులుగా, గంజాయి నిలయాలుగా, డ్రగ్స్ కేంద్రాలుగా, అసాంఘిక శక్తుల అడ్డాగా తయా రయ్యాయన్నారు. ఆ సంస్కృతి ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతోందని ద్వజ మెత్తారు. విద్యార్థుల అల్లరిని భరించలేక టీచర్లు, ప్రత్యేకించి మహిళా టీచర్లు క్లాసులకు పోవాలంటే భయపడి పోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యా వ్యవస్థలో నైతిక విలువల కోసం సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్లోలలో సామాజిక మాధ్యమా లలో బూతు వీడియోలతో యువత చెడు మార్గంపై పయనిస్తున్నారని గత జ గన్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తుందని ఇది సమాజానికి మంచి సంప్రదాయం కాదన్నారు. ప్రపంచ జనాభా 816 కోట్లగా ఉంటే అం దులో 143 కోట్లతో భారత దేశం మొదటి స్థానంలో ఉందన్నారు ప్రపంచ జనాభాలో మనదేశ జనాభా 18 శాతం. ప్రపంచ విస్తీర్ణం లో మనదేశ విస్తీర్ణం 2.41 శాతం. భారత దేశ జనాభా 1951లో 36 కోట్లు, 2001లో 103 కో ట్లు, 2011లో 121 కోట్లు కాగా 2024లో 143 కోట్లు ఉన్న జనాభాకు మో లిక సదుపాయాలు లేవన్నారు. కనీస అవసరాలు తీర్చలేక పోతున్నామని ప్ర పంచ ఆకలి సూచికలో 127 దేశాలలో మనది 105 వ స్థానమని, నిరు ద్యోగం విలయతాండవం చేస్తోందని అన్ని దేశాలలో, రాష్ట్రాలలో, లోకల్ నాన్ లోకల్ సమస్యలున్నాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా డిల్లీ నిలిచిందన్నారు. 65 సంవత్సరాల పైన వున్నవారు మనదేశం లో 6.83 శాతం మాత్రమే. ఈ నేపథ్యం లో ఉన్న సమస్యలు పరిష్కరించకుండా ముగ్గు రికి తక్కువ లేకుండా బిడ్డల్ని కనమని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు, ఆ ర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ పిలుపు ఇవ్వడం మూర్ఖత్వం ,విడ్డూరం ఉందని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అష్టల్ ఖాన్, జకరయ్య, సత్తార్, సలావుద్దీన్, విజయ భాస్కర్, ప్రసాద్ గౌడ్, మైను ద్దీన్, రఫీక్, సుబ్బారెడ్డి, ఉత్తన్న, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

వైకల్యం అభివృద్ధికి అడ్డు కాకూడదు

పీలేరు డిసెంబర్ 05 ప్రభాతవార్త ః

అంగవైకల్యం పిల్లల అభివృద్ధికి అడ్డు కాకూడదని, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు సమ సమాజ నిర్మాతలుగా ఎదగాలని పీలేరు మండల అభివృద్ధి5 అధికారి శివశంకర్ తెలిపారు. పీలేరు మండల కార్యాలయం ఆవరణంలోని భవిత కేంద్రంలో గురువారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీఓ మా ట్లాడుతూ దివ్యాంగులైన విద్యార్థులను ప్రత్యేక అవసరాలు గల పిల్లలుగా ప్రభుత్వం గుర్తించి, వీరికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని అన్నారు. తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు, సమాజం వీరిలోని నైపుణ్యాలను, ఆసక్తికర రంగాల ను గుర్తించి ప్రోత్సాహాన్ని అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సమస మాజ స్థాపనలో వీరిని భాగస్వామ్యం చేయడం ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యా లు నెరవేరుతాయని అన్నారు. మండల విద్యాశాఖ అధికారిణి పద్మావతి మా ట్లాడుతూ పిల్లలను మానవతా దృక్పథంతో వారిని అన్ని విషయాల్లో భాగస్వా మ్యములను చేయడం ద్వారా పిల్లలు మానసికంగా ఎదుగుతారని, ప్రభుత్వం కూడా వీరికి ప్రత్యేకమైన విధివిధానమును రూపొందించి అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్లోని లోపాలను మరచి పోయేలా వారిలో మానసిక స్థైర్యాన్ని నింపాలని సూచించారు. జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. సురేంద్ర నాథ్ రెడ్డి మా ట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో మంచి తెలివితేటలుంటాయని, అ లాంటి జ్ఞానాన్ని పెంపొందించడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహక రించాలని వారు తెలియజేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వి ద్యార్థులకు బహుమతిలోనూ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భవిత ఉ పాధ్యాయులు లలిత కుమారి, ధరణిజ, సుబ్రహ్మణ్యం, సి.ఆర్.పిలు మురళీధ ర్ రాజు, నాగరాజు, అశోక్, మాధవి, ఆయా శైలజ, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

- పూజల్లో పాల్గొన్న ఆణిముత్యాలు కొత్తసినిమా టీం

గాలివీడు, డిసెంబర్ 5(ప్రభాతవార్త):

మండలంలోని నూలివీడు గ్రామం ఎల్లమ్మ తల్లి దేవత ఆలయంలో గురువా రం ఆణిముత్యాలు కొత్త సినిమా షూటింగ్ షెడ్యూల్ ప్రారంభం సందర్భంగా సినీనటుడు కేశవ కాల్వపల్లి, నిర్మాత చింతంరెడ్డి వెంకటశివారెడ్డి, సహ నిర్మాత కాల్వపల్లి పాపిరెడ్డి, సినిమా దర్శకులు కోరేశ్ చిలకపాటి, చీఫ్ అసోసియేట్ డైరెక్టర్ హరిఉరిమిల్ల తదితర సినిమా టీం, హీరో, నిర్మాత కుటుంబసభ్యులు గ్రామస్తులు గ్రామ దేవత ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వర లోనే సినిమా షూటింగ్ నూలివీడు గ్రామ పరిసర ప్రాంతాల్లో జరగనుందని ని ర్మాత చింతంరెడ్డి వెంకటశివారెడ్డి, కాల్వపల్లి లోకేశ్వర్‌రెడ్డి తెలిపారు. కొత్త సిని మా ఆర్టిస్టులు జూనియర్ ఆర్టిస్టులతో కోలాహలంగా ఉండటంతో ఆలయ ప్రాంగ ణమంతా సందడిగా మారింది. షూటింగ్ ప్రారంభ విషయం తెలుసుకున్న సమీప గ్రామాల ప్రజలు, ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు.

హోమంలో పాల్గొనే వారు పేరు నమోదు చేసుకోవాలి

రామాపురం: డిసెంబర్ 05, ప్రభాతవార్త

మండలంలోని హసనాపురం పంచాయతీ పప్పిరెడ్డిగారి పల్లె సమీపంలోని లోని శ్రీ గంగాభవాని సమేత మూలస్థానేశ్వర స్వామి (శివాలయం హసనా పురం) శివాలయంలో 7తేదీన శనివారం ఆ ర్ష విజ్ఞాన పరిషత్ హైదరా బాద్ వారి సౌజన్యంతో నిర్వహించే శ్రీ సుబ్రహ్మణ్య మూల మంత్రం తో సహ స్ర ఆవృత్తుల హోమం లో పాల్గొనదలచిన దంపతులు 1000 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 7న సుబ్రమణ్య షష్టి సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య మూల మంత్రముతో సహస్ర ఆవృత్తుల హోమం విష్ణుభట్ల లక్ష్మీపతి ఘనపాటి సోమయాజులు ఆధ్వర్యంలో హోమ్మ నిర్వహిస్తున్నార న్నారు. ఆసక్తి గల దంపతులు గంగ భవాని మూల స్థానేశ్వర స్వామి దేవ స్థానం ఎస్‌బిఐ అకౌంట్ నెంబర్: 4156 4811252. రామపురం బ్రాంచ్ పే రుపై 1000 చెల్లించి వారి గోత్ర నామాలతో హోమం చేయవచ్చునని తెలిపా రు. హోమంలో పాల్గొనదలచిన వారు నీ ఫోన్ నెంబరు 8985182860 ను సంప్రదించాలని వారు తెలిపారు. హోమం అనంతరం స్వామివారి విభూదిని పోస్టు ద్వారా వారి ఇంటికి పంపడం జరుగుతుందని వారు తెలిపారు.

పల్లెబాటలో రెవెన్యూ అధికారులు

నేడు దలవాయిపల్లెలో రెవెన్యూ సదస్సు

పుల్లంపేట; డిసెంబర్ 5(ప్రభాతవార్త)

నేటి నుంచి రెవెన్యూ అధికారులు పల్లెబాట పట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కరించేందుకురెవెన్యూ సదస్సులు నిర్వ హించాలని నిర్ణయంతో జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు పుల్లంపేట మండ లంలోని రెవెన్యూ అధికారులు నేటి నుంచి పల్లెబాట పట్టి రెవెన్యూ గ్రామ సభ లు పేరుతో రైతుల సమస్యలను పరిష్కరించనున్నారు. అయితే గతంలో ప్ర భుత్వాల్లో ఆయా రెవెన్యూ గ్రామాల కేంద్రంలో గ్రామసభ ఏర్పాటు చేసి రెవె న్యూ యంత్రాంగం రైతుల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కారానికి చొరవ చూ పేది. రైతులు కూడా ఆ సదస్సులో పాల్గొనేవారు. అక్కడ తక్కువ మంది రైతు ల ఉండడంతో వారి సమస్యలను అధికారులు కూడా ఓపికతో విని పరిష్కా రానికి చొరవ చూపేవారు .ప్రస్తుతం ఆ విధంగా కాకుండా ఆయా గ్రామ పంచా యతీ కార్యాల్లో కానీ, ఆ గ్రామ సచివాలయాల్లో సదస్సులు ఏర్పాటు చేసి సుదూర ప్రాంతాల నుంచి రైతులను అక్కడికి రమ్మని చెప్పడంపై కొంత రైతు ల్లో అసంతృప్తి నెలకొంది. ఆయా రెవెన్యూ గ్రామాలలోకి వెళ్లి సమావేశాలను ఏర్పాటు చేస్తే రైతులందరూ అధికారుల నుకలిసి వారి సమస్యలు పరిష్కా రానికి సులువుగా ఉండేది. గతంలో అయితే ఆయా గ్రామాల పాఠశాలల వద్ద కానీ, దేవాలయాల వద్ద గాని రెవెన్యూ గ్రామ కేంద్రంలో రెవెన్యూ సదస్సు లను గ్రామసభల వలె రెవిన్యూ అధికారులు నిర్వహించేవారు . మండలం లో కొన్ని ప్రాంతాల్లో రెవెన్యూ గ్రామాలకు, గ్రామపంచాయతీ కార్యాలయా లకు ఎక్కువ దూరం ఉంటుందనేది వాస్తవం. గతంలో జరిగిన రెవెన్యూ సద స్సులు ఏ విధంగా ఆనాడు రెవిన్యూఅధికారులు నిర్వహించా రూ అనే విష యాలపై అప్పటి రికార్డులనుప్రస్తుత అధికారులు పరిశీలించి షెడ్యూల్ తయా రు చేసి ఉంటే అధికారులు రైతులకు చేరువయ్య వారు అని రైతుల పేర్కొంటు న్నారు. రెవెన్యూ శాఖగా ఉండి రెవెన్యూ గ్రామాలలో సదస్సులను గ్రామ సభ వలె నిర్వహించి రైతులతో మమేకమై సమస్యల పరిష్కారానికి చొరవ చూ పాల్సిన అధికారులు పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన సచివాలయాల్లో ఈ సదస్సులు నిర్వహించడం కొంత విచారకరం అని అంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ అధికారులను గ్రామాల్లో రైతుల , ప్రజలవద్దకు పంప డానికే ఈ సదస్సుల పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన పుల్లంపేట మండలం లో అది కొంత దూరంగానే అనిపిస్తోంది. ఇందుకు నిదర్శనం ఈ మండలం లో పూర్తిస్థాయిలో పనిచేసే తాసిల్దార్ లేకపోవడమే అనేది వాస్తవం. డిప్యూటీ తహసిల్దారును మండలతహసిల్దార్‌గా ఎఫ్ ఏ సి ఇచ్చి నియమించిన ఇద్దరు పని ఒకరే చేయాలన్న కొంత ఇబ్బందికరంగా ఉంటుందనుకుంటున్నా రు. పు ల్లంపేట మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తిస్థాయి తాసిల్దార్ను నియమించి ఇక్కడ జరిగే భూ కబ్జాలపై కొరడా దులిపించే విధంగా జిల్లా అధికార యం త్రాంగం తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కమలాపురంలో ఘనంగా బర్సీ మహోత్సవం

కమలాపురం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

కమలాపురం నగర పంచాయతీలో వెలసిన దర్గా ఎ గఫారియాలో శ్రీ హజ రత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రి బర్సీ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం దర్గా పీఠాధిపతి, సజ్జాదే నషీన్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి ఆధ్వ ర్యంలో అశేష భక్త జన సందోహం మధ్య బర్సీ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాత బస్టాండు సమీపంలోని గంధం ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన చాందినిలో గంధం ఊరేగింపుగా దర్గాకు తీసుకువ చ్చారు. బాణాసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాల నడుమ జరిగిన ఊరేగిం పులో యువకులు వివిధ రకాల నృత్యాలు చేశారు. ఊరేగింపు దర్గా చేరుకున్న అనంతరం భక్తులు పీఠాధిపతి ఆధ్వర్యంలో స్వామి వారి మజార్లపై పూలచా దర్ సమర్పించి గంధం ఎక్కించారు. ప్రత్యేక ఫాతెహ నిర్వహించి అనంతరం పీఠాధిపతి భక్తులందరికీ గంధం పంపిణీ చేశారు. నిర్వాహకులు భక్తులకు పె ద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి సోదరు లు దస్తగిరి స్వామి, మౌలానా స్వామి, గౌస్పోక్, జియా, ఇస్మాయిల్, సర్ప రాజ్, మత పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

క్రీడలతో నెపుణ్యాలను వెలికితీయొచ్చు

వాల్మీకిపురం, డిసెంబర్ 05 ప్రభాతవార్త:

వివిధ రకాల పోటీల వలన దివ్యాంగులలో దాగి ఉన్న నెపుణ్యాలను వెలికి తీయవచ్చునని ఎంఈవో వెంకటలక్ష్మీ అన్నారు. గురువారం స్థానిక కోనేటివీధి లోని ప్రభుత్వ మెయిన్ పాఠశాల ఆవరణంలో భవిత కేంద్రంలో ప్రపంచ ది వ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం వ్యాప్తంగా ఉన్న 70 మంది దివ్యాంగుల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులను ఎంఈవో చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజి, పు ష్పలత, నాగలక్ష్మీ, విజయలక్ష్మీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

వాల్మీకిపురం, డిసెంబర్ 05 ప్రభాతవార్త:

వాతావరణం మార్పుల వలన ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని మండలంలోని నగిరిమడుగు పిహెచ్‌సి డాక్టర్ చౌదరి నయీం అన్నారు. గురు వారం స్థానిక ఫింగాణి ఫ్యాక్టరీలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా ఇండ్ల పరిసరాలను పరిశీలించి, లార్వాను గుర్తించి, తొలగించినట్లు తెలిపా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, చేతుల శుభ్రత పాటించాలని, ఇళ్ల పరిసర ప్రాంతాల్లో మురికి నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, మలేరియా సబ్ యూనిట్ అధికారి ముజిబ్ హుస్సేన్, ఎంపిహెచ్‌వో రామాంజులు, వైద్య సిబ్బంది అమృత, తది తరులు పాల్గొన్నారు.

రొచ్చు.. రొచ్చు ఛిద్రంగా వీధులు, రహదారులు

రాజంపేట, దిశంబర్,5, ప్రభాత వార్త :

గత వారంరోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన పెయింగల్ తుఫాన్ తో ఎక్కడ చూచినా రొచ్చురొచ్చు అయిపోయింది. గత బుధవారం రాత్రి వరకు నిలవకుండా, ప్రజలు బయటకు వచ్చేందుకు వీలు లేకుండ కురిసిన వాన గురువారం వర్షం ఆగి కాస్త తెర పిచ్చింది. దీంతో వారం రోజులుగా ఇంట్లో నుంచి బయటికి రాని ప్రజలు గురువారం బయటికి వచ్చి కాస్త ఎండ ను చూ శారు. అయితే పైన ఎండను చూచి హమ్మయ్యా అనుకోని ఊ రట చెందితే, కింద వీధుల్లోనూ, రోడ్ల పైన అడుగులు పెట్టాలంటే మురుగు రొచ్చు ను చూ చి అబ్బా ఇదేమి రొచ్చురా బాబు అంటూ ప్రజలు చీ ద్రించుకొంటున్నారు. వీధులు రహదారులు ఇలా ఉంటే మార్కెట్లలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రజలు నిత్యావసరాల సరుకులు కొనడానికి వెళ్లాలంటే కింద కాళ్ళు పెట్టలేని మురుగు రొచ్చు మరీ దారుణంగా ముక్కులు మూసుకొని వెళ్లిన బ రించలేని కుళ్ళు తో వెదజల్లే దుర్వాసన వీళ్ళ పరిస్థితి ఇలా ఉంటే మార్కెట్లలో దుఖా నాలు పెట్టే వాళ్ళ పరిస్థితి మరీ దారుణం గత వారంరోజులుగా కురిసిన వర్షాలకు వ్యాపారులు ఆగల్లె పెట్టలేదు. గురువారం ఉదయం వర్షం లేదని నిల్వ వున్న కూరగాయలు ఆకుకూరలు అమ్ముకునేందుకు వెళితే మార్కెట్లో ఉన్న బురద రొచ్చు కు అంగళ్ళు పెట్టలేని పరిస్థితి ఇక వ్యాపారుల కష్టమే అ లా తగల బడితే ఇక ఆ బురదకు దుర్వాసనకు కొనుగోలు చేసేందుకు వచ్చే వారే లేకుండ పోయారు. కొనుగోలు చేసేందుకు వెళ్ళే వారైతే వద్దురా బాబు ఆ రొచ్చుకు, ఆ గబ్బు కు ఆ కూరగాయలు ఆకుకూరలు లేకు న్న పర్వాలేదు అక్కడికి వెళితే మార్కెట్లో నుంచి తిరిగి వచ్చేలోపు ప్రాణాలే పోయేటట్లు ఉన్నాయని అనుకొంటున్నారు. దీంతో వ్యాపారులు కొన్ని ప్రాంతాలలో అయితే అంగల్లె పెట్టలేదు. దీంతో వ్యాపారాలతో కళ కళ లాడే మార్కెట్లలో అంగళ్లు లేక ఖాళీగా బురదతో కూడిన రొచ్చు దర్శనం ఇస్తుంది. పట్టణాల పరిస్థితి ఇలా ఉంటే పల్లెల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నాయి. ముందే సక్రమంగా పరిశుభ్రతను పట్టించు కోని అధికారులు, దీనికి తోడు వారం రోజులుగా కు రుస్తున్న వర్షాలతో పాటు వీధుల్లో ఎక్కడ చూచినా కుళ్ళిధురవాసన వెదజల్లే చెత్త చేదారంతో కూడిన రొచ్చు, చెత్త కుప్పలే దర్శనం ఇస్తున్నాయి. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లలోనుంచి బయటికి రాని పరిస్థితి , ఇప్పుడు బయట కు అడుగు పెడితే వీధుల్లో ఎక్కడ చూచినా మురుగు రొచ్చు అయిపోయింది. దుర్వాసన వస్తుంది. వీటిపట్ల పంచాయతీ,మునిసిపాలిటీ, అధికారులు ఎప్పుడు స్పందిస్తారోవాటిని ఎప్పుడు తొలగిస్తారు. ఎన్నాళ్ళీ దుం వాసనల మధ్య బ్రతకాలో ఈ లోపు పిల్లలు, పెద్దలు ఎలాంటి వ్యాధులు బా రిన పడి అవస్థలు పడతారో దేవునికే ఎరుక అన్నట్లు ప్రజల పరిస్థితి అయి పోయింది. ఎంత అనుకుంటే ఏమి లాభం వారు కానికరించాలి వీధుల్లో వుండే మురుగు రొచ్చు, చెత్త కుప్పలు తొలగించాల్సిందే ఇంతకు మించి ఏమీ చేయ లేము ఆ దేవుడే దిక్కు ఆయనే వ్యాధులు నుంచి కాపాడాలి అన్న ప్రజల బాధ లు వారి ఆవేదనలు వింటుంటే ప్రజల కోసం నియమించబడి ప్రజల కష్టాని నెల నెల జీతాలురూపంలో తీసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన అధికారులు ఎంత విస్మరించి ప్రజల సమస్యల పట్ల ఎంత ని ర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు వారి ఆవేదనలు వింటుంటే నే తెలుస్తుంది. వీటి పట్ల సంబంధిత పైస్థాయి అధికారులు, ఓట్లు వేయించు కున్న ప్రజా నా యకులు స్పందించి కింది అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజల బాధలు తీర్చాలని కోరుచున్నారు.

ఛదువు చెప్పే ఉపాధ్యాయున్నే

విద్యార్థులు చంపడం అమానుషం

రాజంపేట అర్బన్, డిసెంబర్ 5ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి లోని కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ టీచర్‌గా పనిచేస్తున్న ఎజాజ్ అహ్మద్ అదే పాఠ శాలలోని విద్యార్థులు పాశవికంగా కొట్టి చంపిన అమానుష ఘటన పట్ల ఉపా ధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుని మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరుతూ గురువారం రాజంపేట ఎంఆర్సీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసనగా క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ఘటన పట్ల ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు ఖండించాలని కోరారు. ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యం త్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత కొంత కాలంగా విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఆన్ లైన్ పనులు పేరుతో వేధింపులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి ప్రసాద్, చెంగల్ రాజు, వెంకట సుబ్బ య్య, నాగేంద్ర, శివయ్య, శివ కుమార్, వినోద్ కుమార్, మాధవ మూర్తి, పా పయ్య, నాగరాజు, జనార్దన్, శివ కుమార్, వెంకటేశ్వర్లు, పోలయ్య, యోగా నందం, నాగ శేఖర్, ఈశ్వరయ్య, ఈశ్వరరాజు, తదితరులు పాల్గొన్నారు.

కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

వీరపునాయునిపల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త :

కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి అన్నారు. వీరపునాయునిపల్లె మండలం గంగిరె డ్డిపల్లె గ్రామంలో కంది పంటను మండల వ్యవసాయధికారి శ్యామ్ బాబు తో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. మరుకా మచ్చల పురుగును గమ నించిన వారు మాట్లాడుతూ గుడ్లనుండి బయటకు వచ్చిన పిల్ల పురుగులు వెంటనే పూ మొగ్గలలోకి చొచ్చు కుపోయి లోపల లేత భాగాలను తింటూ ఉం టాయన్నారు. మొదటి, ఒకటి రెండు దశలలో పూ మొగ్గల లోపలే తింటూ తరువాతి దశలలో లేత ఆకులను, పూతను, లేత పిందెలను మరియు కాయలను కలిపి గూడుగా చేసుకొని గూడు లోపలే వుంటూ లోపలి పదార్థా లను తిని వేయటం వలన పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది అన్నా రు. లార్వాలు కాయ అడుగు బాగాన చిన్న రంధ్రం చేసి లోపలికి వెళ్లి కాయల లోని గింజలను తినేసి వాటిని దొల్ల చేస్తాయని దొల్ల చేసిన కాయలలోని పురుగు విసర్జన పదార్థం మరియు మిగిలిన మొక్క భాగాలు అంతా కలిసి గూడు లాగా ఏర్పడుతుందన్నారు. నివారణకు నోవాల్యూరోన్ + ఇండాక్సి కార్బ్ 2మి లి లీటర్ నీటికి లేక నోవాల్యూరోన్ +ఈమమేక్టిన్ బెంజోయేట్ 2.5 మీ లి లీటర్ నీటికి మరియు 13045 ఎరువును 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే శనగ, వేరుశెనగ, మిను ము, పెసర, జొన్న, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు సాగు చేసిన రైతులు ఈ నెల 15 వ తేదీ లోపు పంటల భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుధా మరియు రైతు లు పాల్గొన్నారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

సిద్దవటం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

సిద్దవటం మండలంలోని భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు శుక్రవారం నుంచి ప్రారంభమవుతాయని ఇన్‌ఛార్జి తహసీల్దార్ మా ధవీలత గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామసా యిలో భూ తగాదాలు, రీ సర్వే అవకతవకలకు పరిష్కారాలు ఈ సభల ద్వారా లభిస్తుందన్నారు. 6వ తేదీ వంతాటిపల్లెలో మొదలై గుండ్లమాల, మూలపల్లి, జంగాలపల్లి, సిద్దవటం, లింగంపల్లి, జ్యోతి తదితర గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఈ కార్యక్రమం ఉంటుం దని 27న ఎస్.రాజంపేటలో సదస్సు ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి తహసీల్దార్ తెలిపారు.

సమస్యలు గుర్తించడానికి గ్రామసభలు

సిద్దవటం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లి, లింగంపల్లి, కడపాయపల్లె, ఎస్.రాజంపేట, జ్యోతి, పొన్నవోలు, సిద్దవటం గ్రామ సర్పంచుల అధ్యక్షతన గురువారం సామాజిక తనిఖీల గ్రామసభలు నిర్వహించారు. 2023-24 ఉపాధి హామీ పనులు తనిఖీల నిమిత్తం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఏపీవో నరసింహులు మాట్లాడుతూ ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో భాగంగా కూలీలకు సంబంధించిన నగదు చెల్లింపులు రికార్డులు పరిశీలించి డీఆర్‌పీలు గ్రామ సభలో తెలిపారని డిసెంబరు 6వ తేదీన మండల హెడ్ క్వార్టర్‌లో బీసీ బాలుర హాస్టల్లో ప్రజా వేదిక కార్యక్రమం ఉంటుందని ఆ యన అన్నారు. కూలీలు ప్రతి ఒక్కరూ వంద రోజులు పనికి వెళ్లే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి అవగాహన కల్పించాలన్నారు. కడపాయపల్లె పంచాయతీ సెక్రటరీ వెంకటేష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ఉ పాధి హామీ కూలీలు పనులకు వెళ్లాలని గ్రామంలో పనులు చేసేటప్పుడు ఏదై నా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆ ర్‌పీలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

సంబేపల్లె, డిసెంబరు 5, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రాల అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఎంజీ వాళ్ల రమాదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ దివ్యాంగుల విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. విద్యార్థులందరితో పాటు కలిసి మెలసి చదువుకోవడం ఆడుకోవడం చేయాలన్నారు. దివ్యాంగుల విద్యార్థులకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో భవిత కేంద్రాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి బుధవారం ఫిజియోథెరపీ చేస్తారని వారికి నెలకు రూ.300 ఎస్కార్ట్ అలవెన్సు కింద రూ.300 చెల్లిస్తామన్నారు. ప్రాథ మిక పాఠశాల ఉపాధ్యాయురాలు జయమ్మ, దివ్యాంగుల పిల్లలకు అరటి పం డ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో